బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్ట్

ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపాలెం, సెప్టెంబర్ 14 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దాడిని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేయడంతో ఖమ్మంలో పలువురు కార్పొరేటర్లు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, కూరాకుల వలరాజు, బిక్కసారి జశ్వంత్, లింగన్‌బోయిన లక్ష్మణ్‌ను ఖానాపురం హవేలీ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. నిరసన చేపడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు శనివారం తెల్లవారుజాముననే వారి ఇంటికి చేరుకొని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తీరుపై కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

19, 20 తేదీల్లో క్రీడాపోటీలు

మధిర, సెప్టెంబర్14: ఈ నెల 19, 20 తేదీల్లో మధిర టీవీఎం హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో వై ప్రభాకర్ తెలిపారు. శనివారం టీవీఎం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీలకు టీవీఎం పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో కన్వీనర్లుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దెందుకూరు పాఠశాల పీడీని నిర్ణయించామన్నారు. సమావేశంలో మాటూరు, మర్లపాడు హెచ్‌ఎంలు సీహెచ్ శ్రీహరి, పీ భీమరాజు, మధిర హెచ్‌డబ్ల్యూ పీడీ బీ చైతన్య, మాటూరు, మధిర గర్ల్స్, మహదేవపురం, సీపీఎస్ మధిర, శ్రీనిధి, భరత్, జీవీ అకాడమి పీడీలు శ్రీనివాసరెడ్డి, అపర్ణ, వేణుగోపాల్, సునీల్‌కుమార్, సీహెచ్ ప్రభాకర్, కే శివ, నిర్మల, బీ చంద్రశేఖర్, టీజీఎంఆర్ఎస్ సైదులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 14: మండలంలోని తక్కెళ్లపాడులో ఆర్టీసీ మధిర డిపో అధికారులు దివ్యాంగులకు బస్‌పాస్‌లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 50 శాతం రాయితీతో బస్సుల్లో ప్రయాణించ వచ్చన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీహరికృష్ణ, మండల దివ్యాంగుల సంక్షేమ అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు, మధిర డిపో అధికారులు ఎస్‌కే నాగుల్‌మీరా, దివ్యాంగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 14: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అర్చకులు, భక్తులుప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ అనంతరం భక్తులకు ముత్యాల కవచ అలంకారంతో స్వామి దర్శనం కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి నైమిశారణ్య పీఠం, ఇచ్చాపూర్ టౌన్ బహుదానది తీరం, శ్రీకాకుళం జిల్లా, ఏపీ పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతిస్వామి శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చారు.కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, అర్చకులు, సిబ్బంది, వేదపండితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఎస్ఆర్ ట్రస్టు నిత్యావసరాలు అందజేత

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 14: మండలంలోని వరద బాధితులకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర వస్తువులు అందజేశారు. మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి మండలంలోని పలు కాలనీలను సందర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేలు, దుప్పట్లు, చీరలు, లుంగీలు, టీషర్టులతో కూడిన కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో పీఎస్ఆర్ కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

టీడీఎఫ్ ఆధ్వర్యంలో

తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు రాజేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు శనివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. మండలంలోని దానవాయిగూడెంలో ఫోరం సభ్యులు పాఠశాల స్టేషనరీ, కిరాణ సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఫోరం బాధ్యులు వినీల్‌రెడ్డి, మల్లేష్, ప్రియ, ఇందు, మేఘన తదితరులు పాల్గొన్నారు.

న్యూవిజన్‌కు జాతీయ అవార్డు

అవార్డు అందుకుంటున్న కార్తీక్

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 14 : నగరంలోని న్యూవిజన్ పాఠశాల ప్రతిష్టాత్మక సి ఫోర్–24 అవార్డును కైవసం చేసుకున్నట్లు చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తెలిపారు. ఉన్నత విద్యా ప్రమాణాలతో బోధన నిర్వహిస్తున్న పాఠశాలలకు సి ఫోర్ జాతీయస్థాయిలో ర్యాంకింగ్‌ను ప్రకటించగా ఈ ఏడాది న్యూవిజన్‌కు జిల్లాస్థాయిలో మొదటి ర్యాంక్ వచ్చినట్లు పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన వేడుకల్లో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్ ఆ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ గోపిచంద్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పుస్తకాలు పంపిణీ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 14 : మున్నేరు వరదలతో పుస్తకాలు కోల్పోయిన విద్యార్థులకు ట్రస్మా ఆధ్వర్యంలో శనివారం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో ట్రస్మా ఉపాధ్యక్షుడు పీ అశోక్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ ఈర్షద్ అహ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే శశిధర్‌రెడ్డి 4 వేల పుస్తకాలను అందించారు. జలగంనగర్, పెద్దతండా, నాయుడుపేట ప్రాంతాల్లోని విద్యార్థులకు ఇంటింటికీ తిరిగి అందించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

WATNED
★ శ్రీ బాలాజీ ఎస్టేట్స్, ఖమ్మం నందు సీనియర్ అకౌంటెంట్‌గా పని చేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు ఆఫీస్ నందు సంప్రదించగలరు.
Mob: 9492884899, 9985953170.
NT-335804

CHANGE OF NAME
I, MOHAMMED ABUDL SHAFI (Old Name), S/o. Mohammed Abdul Rasheed (Old Name), S/o.Mohammed Abdul Haleema Shaheda bee (Old Name) R/o. H.No. 5-1-163, SP Office Road, Khammam Urban, Khammam Dist., Telangana State. Have changed my name as MOHAMMAD ABDUL SHAFI (New Name), S/o. MA Abdul Rasheed (New Name), S/o. MA Shaheda bee (New Name)
Date : 14-09-2024 Place : KHAMMAM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వినాయకుడి ప్రత్యేక పూజలు

వినాయక మండపాల వద్ద పూజల్లో పాల్గొన్న పువ్వాడ

గణపతిని దర్శించుకుంటున్న మంత్రి పొంగులేటి

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

ఖమ్మం, సెప్టెంబర్ 14: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనవారం ఖమ్మం నగరంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. రేవతి సెంటర్ నందు యూత్ విభాగం విజేత ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని ప్రారంభించారు. 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం పాకబండ బజార్‌లో అల్లం దుర్గారావు ఆధ్వర్యంలో అన్నదానాన్ని ప్రారంభించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం ఖమ్మం కిరాణా జాగీర్ పంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ యువజన నాయకుడు దేవరగట్ల ఈశ్వర్ కుమార్తె పంక్షన్‌కి హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిశోర్, కార్పొరేటర్ బుర్రి వెంకట్, ఇందిరా, పల్లా రోజ్ లీనా, నాయకులు బుర్రి వినయ్, విజేత, అమరగాని వెంకన్న, అల్లం దుర్గారావు, బలుసు మురళీకృష్ణ, కృష్ణ ప్రసాద్, ఉస్మాన్, షకీనా, నెమలి కిశోర్ పాల్గొన్నారు.

ఖమ్మం, సెప్టెంబర్ 14: ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్‌లో శివ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కుంకుమ పూజకి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శివ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అరుణ్, సుమంత్, నరసింహారావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

నాయుడుపేట, తీర్థాలలో ప్రధాన ఘాట్లు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 14: వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేశామని రూరల్ సీఐ, ఎస్‌హెచ్‌వో ముష్కారాజ్ అన్నారు. శనివారం ఆయన సోమవారం జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల గురించి 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. మండలంలో మొత్తం 221 వినాయక మండపాలను ఏర్పాటు చేశారని, నాయుడుపేట మున్నేరు ఘాట్, తీర్థాల మున్నేరు ఘాట్‌లను నిమజ్జన ప్రదేశాలుగా గుర్తించి ఏర్పాటు చేశామన్నారు. ఊరేగింపు, నిమజ్జనం రూరల్ ఏసీపీ పర్యవేక్షణలో జరుగతాయన్నారు. బందోబస్తులో నలుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్సైలు, 138మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు. నాయుడుపేట్ ఘాట్‌కు పెద్దతండా, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి గుర్రాలపాడు, తీర్థాల గ్రామంలోని మున్నేటిలో రెండు నిమజ్జనం ప్రదేశాలు ఉంటాయన్నారు. ఒకవైపు ఆరెకోడు, ఆరెకోడు తండ, కాచిరాజుగూడెం, ఎం వెంకటయపాలెం, గోళ్లపాడు, పోలెపల్లి, తీర్థాల, పొలిశెట్టిగూడెం, మంగళగూడెం, తనగంపాడు, గూడూరుపాడు గ్రామాలకు చెందిన విగ్రహాల నిమజ్జనం జరుగుతుందన్నారు. వాహనం డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితిలో ఊరేగింపులో పాల్గొన వద్దని సీఐ సూచించారు. ఉదయం 10గంటలకు నిర్వాహకులు ఊరేగింపు కార్యక్రమం ప్రారంభం చేసుకోవాలని రాత్రి 7గంటలలోపు నిమజ్జన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డీజేలు, అశ్లీల నృత్యాలు, పటాకులు నిషేధించామన్నారు.

గణనాథుడిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 14: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో సింగరేణి క్వార్టర్స్, జూపల్లి హస్పిటల్ రోడ్డు, కోదండ రామాలయం, ప్రసన్నగణపతి, కృషి బైపాస్‌రోడ్డులో పూజలు అందుకుంటున్న గణనాథుడిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి శనివారం రాత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెనుబల్లి రామాలయంలో..

పెనుబల్లి, సెప్టెంబర్14: గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లి రామాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రూ.44 లక్షలతో ప్రసన్నగణపతి అలంకరణ

సత్తుపల్లి, సెప్టెంబర్ 14: సత్తుపల్లి శివారులోని ప్రసన్నగణపతి ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని రూ.44 లక్షలతో అలంకరించారు.

భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించండి : ఏసీపీ రఘు

శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించాలని ఏసీపీ రఘు అన్నారు. 8వ రోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆయన హాజరై మాట్లాడుతూ.. ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిమజ్జన యాత్ర నిర్వహించాలన్నారు. కూసంపూడి శ్రీనివాసరావు, గాదిరెడ్డి రాంబాబురెడ్డి, దారా ఏకాదశిమూర్తి, క్రాంతికుమార్, రవిరాజా, నరేంద్రరెడ్డి, రాజారత్నచారి భక్తులకు సేవలు అందించారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో అన్నదానం

పెనుబల్లి, సెప్టెంబర్14: మండల పరిధిలోని గట్టుగూడెంలో వినాయక మండపం వద్ద శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డీఆర్‌వో సురేష్, ఎఫ్ఎస్‌వో కాలు, లింగగూడెం సెక్షన్ సిబ్బంది, సలీం, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభించిన సీఐ

కారేపల్లి, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని యాదవకాలనీలోని గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ, ఎస్సై తిరుపతిరెడ్డి, రాజారాం ప్రారంభించారు.

కొణిజర్ల, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలో గణేష్ మండపం వద్ద, లక్ష్మీపురంలో గణేష్ మండపాల వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని జెవీడీ చైర్మన్ కుంచపు రాంబాబు ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైరాటౌన్, సెప్టెంబర్ 14: మున్సిలిటీ పరిధిలోని 14వ వార్డు పాత తండా వద్ద శ్రీసేవాలాల్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానాన్ని మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. బానోతు వాలి, బానోలు భద్రు, బానోతు కృష్ణ, బానోతు వీరన్న, హనుమాన్‌నాయక్, వీరన్న, కార్తీక్, బానోతు సైదులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల్లో శనివారం భక్తులు పూజలు చేశారు. అనంతరం అన్నదానాలు నిర్వహించారు. మహిళలు ఆటపాటలతో మహిళలు నృత్యాలు చేశారు.

బెటాలియన్ గణపతి ఉత్సవాల్లో అన్నదానం

సత్తుపల్లి, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని గంగారం 15వ పోలీస్ బెటాలియన్‌లో శనివారం మహాఅన్నదానాన్ని బెటాలియన్ కమాండెండ్ టీజేపీసీ చటర్జీ దంపతులు ప్రారంభించారు.

సింగరేణి క్వార్టర్స్‌లో

పీ.వీ.నరసింహారావు సింగరేణి కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ప్రారంభించారు.

కొణిజర్ల, సెప్టెంబర్14: గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కమిటీ సభ్యులు, మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై జీ.సూరజ్ పేర్కొన్నారు. శోభయాత్రలో డీజే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించరాదని, ఇలా ఉపయోగించిన సౌండ్‌బాక్స్‌లను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు.

రఘునాథపాలెం, సెప్టెంబర్ 14: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం పాండురంగాపురంలోని శ్రీగణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని పల్లకి సేవా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గణేశ్ మాలధారులు భక్తి వైవిధ్యభరితమైన పాటలకు నృత్యం చేశారు.

విద్యాసంస్థల్లో హిందీ భాషా దినోత్సవం

రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో..

సర్వజ్ఞ పాఠశాలలో..

శ్రీచైతన్య పాఠశాలలో..

త్రివేణి పాఠశాలలో..

హిందీ భాషా దినోత్సవంలో విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 14 : ఖమ్మం నగరంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో జాతీయ భాష పట్ల అభిరుచిని పెంచేందుకు, హిందీ భాష ఔన్నత్యాన్ని చాటేలా కార్యక్రమాలు జరిగాయి. త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, నీలిమ, సర్వజ్ఞ పాఠశాలలో డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొలిపార నీలిమ, శ్రీచైతన్య పాఠశాలలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, న్యూఇరా పాఠశాలలో డైరెక్టర్స్ ఐవీ రమణరావు, డాక్టర్ పీ భూమేశ్వరరావు, న్యూవిజన్‌లో చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో హిందీ భాషా దినోత్సవం

వైరాటౌన్/ కొణిజర్ల, సెప్టెంబర్ 14: వైరా మహాత్మా జ్యోతిరావుపూలే బాయ్స్ పాఠశాలలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు ఎస్.పద్మజ, ఆర్.భాస్కర్ హిందీ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజేతలకు బహుమంతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.జాహీదబేగం, డిప్యూటీ వార్డెన్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే బ్రిడ్జి మంజూరు

పెనుబల్లి – గంగదేవిపాడు మధ్య నిర్మాణానికి శంకుస్థాపన వేసిన శిలాఫలకం

పెనుబల్లి, సెప్టెంబర్14: పెనుబల్లి – గంగదేవిపాడు గ్రామాల మధ్య గల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరయ్యాయి. మాజీశాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బ్రిడ్జి నిర్మాణానికి రూ.5 కోట్ల 75 లక్షలు నిధులు మంజూరు చేయించడమే కాకుండా శంకుస్థాపన కూడా చేశారు. సుమారు శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్న సంబంధిత గుత్తేదారు పనులను ప్రారంభించడం లేదు. కావున ప్రస్తుత శాసనసభ్యులు గుత్తేదారుని ఒప్పించి బ్రిడ్జి పనులు ప్రతిఘటన ప్రారంభించేలా చూడాలని పెనుబల్లి– గంగదేవిపాడు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు న్యాయం చేయాలి

మాట్లాడుతున్న విద్యార్థులు

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 14: ఈ ఏడాది నీట్ అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా స్థానికత కోల్పోతున్న ఎంబీబీఎస్ తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని నీట్–2024 ఎంబీబీఎస్ విద్యార్థులు అభ్యర్థించారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీట్–2024 ఎంబీబీఎస్ అడ్మిషన్‌లో భాగంగా నోటిఫికేషన్ సమయంలో లేని నిబంధనలు అమలు చేస్తున్నారన్నారు. తద్వార తెలంగాణలో పుట్టి పెరిగి తెలంగాణలో నివసిస్తున్న లోకల్ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని వారు వాపోయారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేసి న్యాయం చేయాలన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



సీతారాం ఏచూరికి నివాళి అర్పిస్తున్న నాయకులు

పెనుబల్లి, సెప్టెంబర్14: లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టిన ఘన చరిత్ర సీపీఐ(ఎం)దేనని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చలమాలట విఠల్‌రావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని టేకులపల్లిలో గ్రామశాఖ మహాసభలను నిర్వహించారు. ముందుగా సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి నివాళులు అర్పించారు. గాయం తిరుపతిరావు, మామిళ్ల సోమయ్య, కండ సత్యం, చిరంజీవి, మాదాసి నాగేశ్వరి, జువా వెంకటేశ్వర్లు, సత్యం సోమయ్య, రామచంద్రుడు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బదిలీ

ఎండీ అక్తరుజ్జమాన్

కారేపల్లి, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ అక్తరుజ్జమాన్ బదిలీ అయ్యారు. ప్రిన్సిపాల్ అక్తర్‌ను మహబూబాబాద్ జిల్లా మరిపెడకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజన మండలమైన కారేపల్లిలో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధనందించి ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో అక్తర్ ప్రధానపాత్ర పోషించారని ప్రజలు కొనియాడారు.

నొప్పులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కారేపల్లి, సెప్టెంబర్ 14: కొంతకాలంగా సింగరేణి మండల వ్యాప్తంగా ప్రజలు అంతులేని నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు. ముందుగా సాధారణ జ్వరంతో మొదలై కీళ్లు, ఒల్లు నొప్పులుగా మారడంతో ప్రజలు తమ వ్యక్తిగత పనులు చేసుకోవడానికి సైతం అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై మండల వైద్యాధికారి శ్రేష్టాసాఫల్యను వివరణ కోరగా.. విషజ్వరాలు వచ్చి తగ్గిపోయిన తర్వాత కొంతకాలం పాటు కీళ్లు, నరాల నొప్పులు రావడం సర్వసాధారమన్నారు. ప్రజలు నొప్పుల నివారణ కోసం ఎటువంటి నొప్పి నివారణ మందులు వాడొద్దన్నారు. నొప్పులు తీవ్రంగా ఉంటే ఫారాసిటమల్(డోలో)ట్యాబ్లెట్స్ వేసుకోవాలని తెలిపారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

సరుకులు అందజేస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి, సెప్టెంబర్ 14: మండల కేంద్రానికి చెందిన పలు పేద కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కారేపల్లిలో అనేక మంది నిరాశ్రయులయ్యారని, బీఆర్ఎస్ పార్టీ పిలుపులో భాగంగా బాధిత కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పి తన వంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మిషన్ భగీరథ ఆపరేటర్స్ వేతనాలు వెంటనే చెల్లించాలి

వైరాటౌన్, సెప్టెంబర్ 14: ఉమ్మడి ఖమ్మం జిల్లా మిషన్ భగీరథ ఆపరేటర్స్ వేతనాలు చెల్లించే విధంగా చూడాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ వెంటనే చెల్లించే విధంగా చూడాలని సీఐటీయూ నాయకులు శనివారం కోరారు. కార్యక్రమంలో పాపగంటి రాంబాబు, అన్నం వెంకయ్య, తిరుమలచారి, కార్మికులు తగరం శ్రీకాంత్, ఉపేందర్‌రెడ్డి, హతిరాం, సందీప్, సలీం, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన తమకు న్యాయం చేయాలి

మంత్రి పొంగులేటికి రైతుల విజ్ఞప్తి

మంత్రి పొంగులేటికి విజ్ఞప్తి చేస్తున్న రైతు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14: ఆకేరు వరద ప్రభావంతో పంటలు నష్టపోయిన తమకు న్యాయం చేయాలని రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని రావిచెట్టుతండ వద్ద కొట్టుకుపోయిన ఆకేరు బ్రిడ్జి, తెగిపోయిన బీటీ రోడ్డును శనివారం ఆయన పరిశీలించారు. రైతులు మంత్రిని కలిసి వరద వల్ల పంటలు పూర్తిగా నష్టపోయామని, వ్యవసాయ భూములు సాగుకు పనికి రాకుండా పోయినట్లు ఆవేదన వ్యక్తంచేశారు. తమకు జరిగిన నష్టాన్ని బట్టి పరిహారం చెల్లించాలని రైతులు కోరారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీయిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, మద్దినేని స్వర్ణకుమారి, బెల్లం శ్రీనివాసరావు,బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఇరిగేషన్ డీఈ బానాల రమేష్‌రెడ్డి, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో శిలార్ పాల్గొన్నారు.

మహోత్తర పోరాటం.. తెలంగాణ సాయుధ పోరాటం

జానకిజరామయ్య స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

బోనకల్లు, సెప్టెంబర్14: తెలంగాణ సాయుధ పోరాటం మహోత్తరపోరాటమని, చరిత్రను బీజేపీ వక్రీకరించి ముస్లింలకు, హిందువులకు జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు దుయ్యబట్టారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట మహోత్సవాల్లో భాగంగా శనివారం చిరునోములలోని రావెల జానకీరామయ్య, గోవిందాపురంలోని తమ్మారపు గోవిందు, అమరువీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గోవిందాపురం– ఎల్‌లో నిర్వహించిన సభలో బాగం, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో వీరులకు గోవిందాపురం పుట్టినిల్లుగా మారిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోట్రు ప్రసాద్, ఎస్‌కే మౌలాన,జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎర్రబాబు, సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, కోటి, కళావతి, ఏపూరి లతాదేవి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత

విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కొణిజర్ల, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి లేదా తండ్రి లేని విద్యార్థినులు పూజిత, ఉమశ్రీ, చేతన, మానస, మేఘనకు ఖమ్మం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్రి ప్రసాద్, సుజాత, ఎన్ఆర్ఐ ఖమ్మం ఫౌండేషన్ అధ్యక్షుడు బైనాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావు, ప్రవాస భారతీయులు దొడ్డపునేని హరినాథ్, బిమాని బాబురావు 5 సైకిళ్లను శుక్రవారం అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం మార్క్, మాదినేని నరసింహారావు, కే.రమేష్, షేక్ రంజాన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనుబల్లి, సెప్టెంబర్ 14: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని కుప్పనకుంట్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కుప్పనగుంట్ల గ్రామానికి చెందిన సిరికొండ దేవస్వామి(50) రోడ్డుపై నడుచుకుంటూ కిరాణాషాపు వైపు వెళ్తుండగా ఓ వ్యక్తి మోటార్‌సైకిల్‌పై వెళ్తూ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో దేవస్వామికి తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దేవస్వామి కుమారుడు రవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాలేరు రిజర్వాయర్‌లో పడి పంపు ఆపరేటర్ మృతి

కూసుమంచి, సెప్టెంబర్ 14: ప్రమాదవశాత్తు పాలేరు రిజర్వాయర్‌లో పడి ఓ పంపు ఆపరేటర్ మృతి చెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. కూసుమంచి ఎస్‌హెచ్‌వో తెలిసిన వివరాల ప్రకారం... పాలేరు గ్రామానికి చెందిన షేక్ సలీం(32) పాలేరు రిజర్వాయర్ పక్కనే గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో పంపు ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు, ఈ నెల 13న మలవిసర్జనకు వెళ్లిన సలీం ప్రమాద వశాత్తు రిజర్వార్‌లో పడి మృతి చెందాడు. శనివారం సలీం మృతదేహం పాలేరు చెరువులో తేలియాడుతుండడంతో చూసిన అదే గ్రామానికి చెందిన బత్తుల ఉప్పయ్య సలీం భార్యకు చెప్పడంతో ఆమె చెరువు వద్దకు వెళ్లి స్థానికుల సహాయంతో మృతదేహాన్ని తీసుకువచ్చారు. మృతుడి భార్య షేక్ రుబీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.